మార్క్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నెహ్రూసెంటర్: శ్రమజీవులకు విముక్తి సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ప్రధాత మార్క్స్ అని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, బిళ్ల కంటి సూర్య, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

తొర్రూరు: శ్రామిక వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన కారల్ మార్క్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో మార్క్స్ వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు చింత నవీన్, లక్ష్మయ్య, రాములు, వెంకన్న, బాలు, మహేష్, యాకయ్య పాల్గొన్నారు.

గార్ల: దశాబ్దాల కాలంగా శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి అండగా నిలిచి దోపిడీ పీడన లేని సమాజం కోసం పోరాడి తన జీవితాన్ని ధారబోసిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఎం కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్మికులు ప్రవీణ్‌కుమార్, బిక్షం, అంజయ్య, కోటయ్య, సాయి, శ్రీను, శ్యామ్, రాము, ఎల్లయ్య, రాజేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న నాయకులు


గార్లలో..


తొర్రూరులో..

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్: కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకుడు ఎన్.సుధాకర్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమాలతో కేంద్రం మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవేందర్ సక్రు, రాజన్న, తాజ్‌పాషా, బాబన్న, కోటయ్య పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం


మాట్లాడుతున్న ప్రొఫెసర్ రవికుమార్

మహబూబాబాద్ అర్బన్: చట్టసభల్లో సమర్థులైన నేతలను ఎన్నుకునేందుకు విద్యార్థులు, యువత రాజకీయ లక్షణాలను పెంపొందించుకోవాలని వరంగల్ నిట్ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నెహ్రూ యువజనకేంద్రం ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ రవికుమార్ హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందన్నారు. అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా 2047 గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు డాక్టర్ రె. గోపిరాణి, డీఆర్డీఓ పురుషోత్తం, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, కేంద్ర పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి అన్వేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి అనిల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు కష్టపడి చదవాలి



మరిపెడ రూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మండలం రాంపురం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్‌ను ఎమ్మెల్యే గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో విద్యతోనే గుర్తింపు, ఎదుగుదల ఉంటుందన్నారు. చదువుతోనే ఏదైన సాధించవచ్చన్నారు. అందుకు విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ కిడ్నీ దినోత్సవం



నెహ్రూసెంటర్: ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలను మహబూబాబాద్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఆవరణలోని డయాలసిస్ సెంటర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ లకావత్, ఆర్ఎంఓ జగదీశ్వర్, డీహెచ్ఎస్ సూపరింటెండెంట్ వెంకటరాములు, ఆర్ఎంఓ వైదేహి, మేరీ, శ్రీనివాస్ రావు, శంకర్ పాల్గొన్నారు.

ప్రవేశాలకు నేడు లక్కీ డ్రా

మహబూబాబాద్ అర్బన్: జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి నాన్–రెసిడెన్షియల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 15న మధ్యాహ్నం 3గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లక్కీ డ్రా తీస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల ఇన్‌చార్జ్ అధికారి బాలరాజు గురువారం తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మహబూబాబాద్ రూరల్: ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లను గురువారం రూరల్ సీఐ, ఎస్సై వి.దీపికరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి ఎన్నికల సమయంలో ఎవరూ ఘర్షణలు పెట్టుకోవద్దని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరు సహకరించాలని కోరారు.

ఆలయ కమిటీ ఎన్నిక


అధ్యక్ష, కార్యదర్శులు

బయ్యారం: బయ్యారంలోని రామాలయం నూతన కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రామాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, కోటేశ్వరరావు, మధుసూదన్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్, కోశాధికారులుగా బోస్, వైఎస్, గౌరవ అతిథిగా పుల్లం రాజుతోపాటు మరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



గూడూరు: మండలంలోని గుండెంగలో ఓ వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గురువారం పలు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. నాయకపల్లిలో రూపిరెడ్డి రవీందర్‌రెడ్డి తల్లి లక్ష్మి, తాళ్లపాటితండాలో బానోతు ద్వాలి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, శంకర్, ప్రదీప్‌రెడ్డి,రవిసింగ్ రాథోడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

బయ్యారం: మండలంలోని పలు పంచాయతీల పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఇసుకమేధి, వెంకటాపురం, మిర్యాలపెంట, రామచంద్రాపురం పంచాయతీలో ఆయన శిలాఫలకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్, ఎంపీటీసీలు సోమేష్, లక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు కేతమల్లు, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ముసలయ్య, వీరారెడ్డి, రామ్మూర్తిగౌడ్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

మరిపెడ రూరల్: పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, ఇందుకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని పార్టీ మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, మైనార్టీ జిల్లా నాయకులు అప్సర్ అన్నారు. మండలంలోని స్టేజీతండా గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్యతండాలో రూ.5లక్షల సీసీ రోడ్డు పనులను గురువారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సాయి ముదిరాజ్, జాటోతు బాషింగ్, రాజేష్, సుమన్, నాగేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.


బయ్యారం: రామచంద్రాపురంలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులను గురువారం గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రేఖ అశోక్, యాలాద్రి, ఎల్లయ్య, గుట్టయ్య, శ్రీరాం, వెంకన్న పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే


జెండా ఎగురవేస్తున్న విజయసారథి

కురవి: పేదల హక్కుల సాధన కోసం పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం మండల కేంద్రం శివారులో సీపీఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెవాసుల కాలనీలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు, ఉపాధి కోసం పోరాటాలు చేస్తున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు దక్కలేదన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు సమ్మయ్య, రమేష్, సారయ్య, వెంకన్న, ఉప్పలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలను అనుమతించొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న సుమేర్‌చంద్‌జైన్

డోర్నకల్: కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకుల చేరికలను అనుమతిచవద్దని పట్టణ కాంగ్రెస్ తీర్మానించింది. స్థానిక బిషప్ అజరయ్య ఫంక్షన్‌హాలులో గురువారం సమావేశం నిర్వహించి కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ పార్టీ నాయకుల చేరికలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు చేరితే కాంగ్రెస్ ప్రతిష్ట దెబ్బతింటుందని, గ్రూపు తగాదాలు పెరుగుతాయని అన్నారు. పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ నేతలు చేరికలను ప్రోత్సహించవద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో శీలం శ్రీనివాస్, తారాచంద్, రెడ్డిబోయిన శంకర్, వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాబా, మహేష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలను చూపాలంటూ ధర్నా


ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

కేసముద్రం: గత ప్రభుత్వం తమకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకుగాను, వెంటనే స్థలాలను చూపి ఇంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలంటూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు లబ్ధిదారులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని భుక్యారాంతండా జీపీ శివారు కాలనీతండాలో కేసముద్రంస్టేషన్, కేసముద్రంవిలేజ్, భుక్యారాం తండాకు చెందిన పేదలకు గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చిందని, ఇప్పుడు అట్టి స్థలాల్లో ఇంటి నిర్మాణం చేస్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తమకు స్థలాలను కేటాయించి, న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, నరేష్, రమేష్, సోని, చిన్ని, శాంతి, ప్రసాద్ పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

మరిపెడ/మరిపెడ రూరల్: మానుకోట బీజేపీ ఎంపీగా అజ్మీర సీతారాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ అశ్వారావుపేట ప్రభారీ గాదె రాంబాబు కోరారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాంబాబు పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతారాంనాయక్‌ను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బింగి రమేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, భూక్యా సుధాకర్, జగన్, రాజేష్ పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం


మాట్లాడుతున్న రాంబాబు

నెల్లికుదురు: పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని జిల్లా యువ మోర్చా నాయకుడు బోగ అనిల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాంనాయక్‌కు ఎంపీ టికెట్ కేటాయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, విజేందర్, దేవరాజ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

కొత్తగూడ: ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఎంఈఓ శ్రీదేవి గురువారం పరిశీలించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని 12 ఉన్నత పాఠశాలల నుంచి 353 విద్యార్థులు పరీక్షలు రాసేందుకు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల, గాంధీనగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. క్రీడా పాఠశాలలో180, గురుకుల కళాశాలలో 173 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9.30 కంటే ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం కొమురం భీం ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆదివాసీ నాయక సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని బూరుగుపాడు గ్రామంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివాసీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

స్వయంపాలన దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని గోపాల్‌పూర్ కాలనీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరంజని పాల్గొన్నారు.

ఆదర్శ నాయకుడు సుధాకర్‌రావు

తొర్రూరు: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు ఆదర్శ నాయకుడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. సుధాకర్‌రావు మృతికి సంతాపంగా గురువారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య, నాయకులు కుర్ర శ్రీనివాస్, జైసింగ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు


మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో..

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం ఎస్.రమేష్ మాట్లాడుతూ.. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు పాఠశాలకు రూ.10వేల విలువైన కార్డ్‌లెస్ సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహెన్, ఉప్పలయ్య, శ్రీధర్ రెడ్డి, కాసం శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాని, సతీష్ కుమార్ పాల్గొన్నారు. మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకన్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

సూదనపల్లిలో..

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దారావత్ వెంకన్న, ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అంజద్‌పాషా పాల్గొన్నారు.


చిన్నగూడూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పది పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఉపాధ్యాయురాలి దాతృత్వం



నెల్లికుదురు: మండలంలోని పార్వతమ్మగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మహ్మద్ నాగు మీర పాఠశాలలోని 60మంది పిల్లలకు గురువారం స్టీల్ గ్లాసులు, విద్యార్థుల తల్లులకు చీరలు, పాఠశాలకు బీరువా అందజేసినట్లు హెచ్ఎం నరేందర్ తెలిపారు. ఆమె భర్త సయ్యద్ అబ్బాస్ జ్ఞాపకార్థం అందించినట్లు తెలిపారు.

నేడు సమీక్ష సమావేశం

దంతాలపల్లి: మండలం పరిధిలో గల గ్రామాలల్లో వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి అధిగమించేందుకు నేడు ఏర్పాటు చేయనున్న సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీఓ వివేక్రం గురువారం తెలిపారు.

విజయవంతం చేయాలి

దంతాలపల్లి: మండలకేంద్రంలో నేడు బీఆర్ఎస్ నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ గురువారం కోరారు.

మతసామరస్యాన్ని చాటాలి

కేసముద్రం: ప్రతీ ఒక్కరు అన్నిమతాలను గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని కేసముద్రం ఎస్సై వంశీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ మతాలకు చెందిన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు, పండుగల నేపథ్యంలో మతవిద్వేశాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించవద్దన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగ్‌లు పెట్టవద్దని ఆయన సూచించారు.

బలరాంనాయక్ పూజలు



కేసముద్రం: మండలంలోని అమీనాపురంలో గల శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సామ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నేతాజీ పాల్గొన్నారు.

శాతవాహన ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ ఇవ్వాలి



గార్ల: గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ ఇవ్వాలని కోరుతూ ఎంపీ బండి సంజయ్‌కు మండల బీజేపీ అధ్యక్షుడు జశ్వంత్ ఠాకూర్ గురువారం వినతిపత్రం అందజేశారు.

ఇద్దరిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రాంతంలో జరిగిన భూతగాదా విషయంలో ఒక వ్యక్తిపై దాడిచేసి గాయపర్చిన ఘటనలో బాధితుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ గురువారం రాత్రి తెలిపారు. కుండె బీరయ్య అనే వ్యక్తి సర్వే నంబరు 599లో 2006 ఏడాదిలో 250గజాల స్థలాన్ని దేశబోయిన రామ్మూర్తి వద్ద కొనుగోలు చేశాడు. ఈక్రమంలో కొమురయ్య తన స్థలం వద్ద ఉండగా బత్తుల కృష్ణ, వీరంటి ముకేష్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి దాడిచేసి కొట్టి తీవ్రంగా గాయపర్చారు. ఈఘటనలో బీరయ్య తల్లి కొమురమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఇళ్ల మధ్య చెత్తకుప్ప



డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండాలో సెయింట్ పాల్స్ పాఠశాల ఎదురుగా ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్ప పేరుకుపోయింది. దీంతో దుర్గంధంతోపాటు దోమలు, ఈగలు, పందులతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే చెత్తకుప్పను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.